**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 188 శనివారం, ఫిబ్రవరి 8, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## 9 గంటలపాటు విచారణ.. ఆవెంటనే ఆర్జీవీకి మరో షాక్



దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు మరో షాక్ తగిలింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో మార్ఫింగ్ కేసులో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయనను దాదాపు 9 గంటల విచారించారు. అయితే విచారణ అనంతరం బయటకు వచ్చిన ఆర్జీవీకి గుంటూరు సీఐడీ పోలీసులు పెద్ద షాక్ ఇచ్చారు.అమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి గుంటూరు సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 10న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, ఫోటో మార్ఫింగ్ కేసులో గుంటూరు పోలీసులు జరిపిన విచారణలో వర్మపై

(మిగతా 2వ పేజీలో)

## నేడే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

**ఓట్ల లెక్కింపునకు పూర్తయిన ఏర్పాట్లు**

**వరుసగా మూడోసారి విజయంపై 'ఆప్' ధీమా**

**అధికారం బీజేపీదేనని వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు**

న్యూఢిల్లీ: హస్తిన అధికార పీఠం ఎవరికి దక్కుతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడి కానున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. 19 కౌంటింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుంది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 5న ఒకే విడతలో ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో 60.54 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓట్ల లెక్కింపు సందర్భంగా (మిగతా 2వ పేజీలో)

## 24 నుంచి ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం**

**తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న మంత్రి కేశవ్**



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. తొలిసారిగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఫిబ్రవరి 28న బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని

(మిగతా 2వ పేజీలో)



## ఎటూ తేలని బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక

**పార్టీ ఇన్‌చార్జి సునీల్ బన్సల్ రాష్ట్ర పర్యటన వాయిదా**

**నేతల నుంచి అభిప్రాయాల సేకరణ ప్రక్రియ పెండింగ్**

**ఇంకా 19 సంస్థాగత జిల్లాలకు ఖరారు కాని అధ్యక్షులు**

**పార్టీ ఎన్నికల పర్యవేక్షకులు కూడా అభిప్రాయాలు తెలుసుకున్నాకే అధ్యక్షుడి ఎంపిక**

హైదరాబాద్: రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నిక ఎటూ తేలడం లేదు. అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనే దానిపై స్థానిక నేతల అభిప్రాయాలు తెలుసుకునేందుకు శనివారం ఇక్కడకు రావాల్సిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,

(మిగతా 2వ పేజీలో)

## కులగణన ఆధారంగానే స్థానిక సంస్థల్లో సీట్లు



**ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ భేటీలో నిర్ణయం**

**ఈ అంశంలో తెలంగాణ దేశానికే నమూనాగా నిలవాలన్న ఖర్గే, వేణుగోపాల్**

**ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దని.. వారికి సమయం ఇవ్వాలని సూచన**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలని స్పష్టీకరణ.. గజ్వేల్ సభకు వచ్చేందుకు ఖర్గే ఓకే..**

**పీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు.. 20 మందికిపైగా వైస్ ప్రెసిడెంట్లు..**

**కార్యవర్గం ఏర్పాటుపై స్పష్టత.. నేడో రేపో ప్రకటించే అవకాశం**

న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వంలోగానీ, పార్టీలోగానీ ఇకముందు తీసుకునే విధానపర నిర్ణయాలన్నింటికీ కులగణం ప్రాతిపదికగా ఉండాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో తెలంగాణ కాంగ్రెస్ నేతలు జరిపిన భేటీలో నిర్ణయించినట్టు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, నిధుల కేటాయింపుల్లో కులగణన లెక్కలను కొలమానంగా తీసుకుని ముందుకెళ్లాలని.. స్థానిక సంస్థల ఎన్నికలు మొదలు నామినేటెడ్ పోస్టులు, పీసీసీ పదవుల భర్తీ దాకా

(మిగతా 2వ పేజీలో)



## 10న ఫ్రాన్స్‌కు.. 12న అమెరికాకు

**ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు ఖరారు**

**ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి ఏఐ సదస్సుకు**

**డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు**

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ఖరారయ్యింది. ఆయన ఈ నెల 10 నుంచి 12వ తేదీ దాకా ఫ్రాన్స్‌లో 13వ తేదీల్లో అమెరికాలో పర్యటిస్తారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ శుక్రవారం ఈ విషయం వెల్లడించారు. 10న

## మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అక్రమాలు

**ఓటరు జాబితాలో తీవ్ర అవకతవకలు**

**ఈసీ స్పందించకుంటే కోర్టుకెళతాం: రాహుల్ గాంధీ**

**రాత పూర్వకంగా బదులిస్తామన్న ఈసీ**



న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాష్ట్రంలోని వయోజనుల కంటే నమోదైన ఓటర్లే ఎక్కువమంది ఉన్నారన్నారు. అయిదేళ్ల క్రితం కంటే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య ఐదు నెలల కాలంలో ఎక్కువ మంది పేర్లను జాబితాలో చేర్చారని చెప్పారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలనాటి ఓటరు జాబి తాను ఇవ్వాలంటూ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌లు, శివసేన(యూబీటీ), ఎన్‌సీపీ(ఎస్‌పీ)లు కోరినా ఈసీ



## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

**అమెరికాలోని ప్రతిష్ఠాత్మక నార్త్‌వెస్టర్న్ వర్సిటీ ప్రత్యేక ఆహ్వానం**

**ఐబీసీ-2025 సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని విజ్ఞప్తి**

**పదేండ్లలో హైదరాబాద్‌ను అవకాశాల గనిగా మార్చారని కితాబు**



# 24 నుంచి

# ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. సాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని అన్నారు. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల ర్యాంకులపై గురువారం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని తెలిపారు. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి కాదని సీఎం స్పష్టం చేశారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

# 9 గంటలపాటు విచారణ..

# ఆవెంటనే ఆర్జీవీకి మరో షాక్

మొత్తం 50 ప్రశ్నలు సంధించారు. అందులో 44 ప్రశ్నలకు రామ్ గోపాల్ వర్మ సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలో రామ్ గోపాల్ వర్మ వాంగ్మూలాలను నమోదు చేసుకున్న పోలీసులు మరోసారి విచారణకు రావాలని సూచించారు. దీంతో ఆయన రాత్రి 10 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చారు. ఈ క్రమంలో గుంటూరు సీఐడీ పోలీసులు ఆర్జీవీకి మరో ఫులక్ ఇచ్చారు.

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం



హైదరాబాద్: బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం, ఇవాన్‌స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19న జరిగే 'కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025'కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్‌కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ రాశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందని, అది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ వేదికగా భారత్‌లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించి, సాంకేతికరంగంలో వస్తున్న ఆ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ సూల్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.

**హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తిదాయకం**

ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని చెనాక్షా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాలగనిగా తీర్చిదిద్దడం అద్భుతమని కొనియాడారు. ఔత్సాహికులైన యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని వివరించారు. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు.

స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి సాధించేందుకు కేటీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్దకాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకు అనుభవాలను విద్యార్థులకు వివరించాలని లేఖలో విజ్ఞప్తిచేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో సూచనలు చేయాలని కోరారు.

# ఎటూ తేలని బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక

రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ పర్యటన వాయిదా పడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనుండగా, బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో బన్సల్‌ను ఢిల్లీలోనే ఉండాలని జాతీయ నాయకత్వం సూచించినట్టు సమాచారం. పార్టీకి సంబంధించి రాష్ట్రాన్ని 38 సంస్థాగత జిల్లాలుగా బీజేపీ విభజించింది. వాటిలో 19 జిల్లాలకు అంటే సగం జిల్లాలకు అధ్యక్షులను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేశారు. దీంతో రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమం అయ్యింది. ఈ ఎన్నికకు సంబంధించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర నాయకత్వం సిద్ధం చేశాక తదుపరి కార్యాచరణను చేపట్టనున్నారు. అయితే తొలుత జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల నుంచి బన్సల్ అభిప్రాయాలు సేకరించాల్సి ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షకులు, కేంద్రమంత్రి శోభా కరాంద్లజే అధ్యక్షుడి నియామకానికి సంబంధించి మరోసారి రాష్ట్ర నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ జరుపుతారు. ఈమె నుంచి ఇందుకు సంబంధించిన వివరాలు అందాక, రాష్ట్ర అధ్యక్షుడి పేరును జాతీయ నాయకత్వం ప్రకటిస్తుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

**సైద్ధాంతిక నేపథ్యమా లేక ప్రజల్లో గుర్తింపా?**

రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం బీజేపీలో పాత%-%కొత్త నేతల మధ్య పోటీ తీవ్రంగా సాగుతోంది. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న, బలమైన సైద్ధాంతిక నేపథ్యమున్న వారికే అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని పాత నాయకులు కోరుతున్నారు. ఇటీవల కొందరు నాయకులు ఢిల్లీ కూడా వెళ్లి మరోసారి జాతీయ నేతలకు ఈ విషయం విన్నవించినట్టు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో పార్టీ మరింత విస్తరించి, వచ్చే ఎన్నికల్లో అధికారం లోనికి రావాలంటే ప్రజల గుర్తింపుతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వారికి అవకాశం కల్పించాలని ఇటీవలి మూడు, నాలుగేళ్ల కాలంలో పార్టీలో చేరిన కొత్త నాయకులు గట్టిగా కోరుతున్నారు. జాతీయ నాయకత్వం సైతం ఈసారి కొత్త వారికి అవకాశం కల్పింస్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు జరుపుతున్నట్టు పార్టీలో ప్రచారం జరుగుతోంది. పాత వారికి అవకాశం కల్పిస్తే, తమకు ఆ పదవిని ఇవ్వాలని కోరుతున్న వారిలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డా.కాసం వెంకటేశ్వర్లు, ఇతర నేతలున్నారు. ఇంకోవైపు నుంచి ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, అర్వింద్ ధర్మపురి, ఎం.రఘునందన్ రావు, ఇతర నాయకులు తమను అధ్యక్షుడిని చేయాలని కోరుతున్నారు.

**సామాజిక సమతూకంపై భరోసా**

ఇప్పటివరకు నియమించిన 19 జిల్లాల అధ్యక్షుల్లో సామాజిక సమీకరణలు సరిగా పాటించలేదనే విమర్శలు వస్తున్నాయి. మహిళలకు ఒక్కరికి కూడా అవకాశం లభించకపోగా, బీసీల్లోని కొన్ని కులాలను ఈ పదవుల కోసం పరిగణనలోకి తీసుకోలేదని నిరసనలు సైతం వ్యక్తమయ్యాయి. అయితే మిగిలిన 19 జిల్లాల అధ్యక్షుల నియామకం తర్వాత సామాజిక సమతుల్యత నెరవేరుతుందని, మొత్తంగా జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర కార్యవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మహిళలకు కూడా తగిన ప్రాధాన్యత లభిస్తుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

**నేడు ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై భేటీ**

శనివారం ఉదయం ఓ ప్రైవేట్ హోటల్లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై బీజేపీ కీలక భేటీ జరగనుంది. కేంద్ర మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా ముఖ్య నేతలందరూ పాల్గొననున్నారు.

## కులగణన ఆధారంగానే

# స్థానిక సంస్థల్లో సీట్లు

ఇదే ఫార్ములాను అనుసరించాలని నిశ్చయానికి వచ్చినట్టు తెలిపాయి.రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణతో పాటు పలు రాజకీయ అంశాలపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు శుక్రవారం ఖర్గేతో భేటీ అయ్యారు. పార్లమెంట్‌లోని ఖర్గే కార్యాలయంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. అనంతరం పీసీసీ కూర్పుపై కేసీ వేణుగోపాల్‌తోనూ నేతలు విడివిడిగా భేటీ అయి తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణలకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన అంశాన్ని రాష్ట్ర నేతలు ఖర్గేకు వివరించారు. దీనిపై రాష్ట్రంలోని నిమ్న వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ అంశాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి మూడు, నాలుగు జిల్లాలకు కలిపి ఒక సభను ఏర్పాటు చేస్తామని.. ఆ సభలకు హాజరుకావాలని ఖర్గేను కోరారు. ఇందులో ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో నిర్వహించే సభకు వచ్చేందుకు ఖర్గే ఒకే చెప్పినట్టు తెలిసింది."జనాభా ప్రాతిపదికన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నది నాతోపాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన ఉద్దేశం. కులగణనతో ఆయా వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మేం విశ్వసిస్తున్నాం. విద్య, ఉద్యోగం, ఉపాధి, నిధుల కేటాయింపులలో ఓబీసీ, గిరిజన, దళితులు, మైనార్టీలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు ఉండాలి..."అని ఖర్గే సూచించారని సమాచారం.తెలంగాణలో కులగణన, దాని ఆధారంగా అమలు చేసే అంశాలు దేశానికే దిక్సూచిగా నిలవాలని పేర్కొన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సైతం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణను పూర్తి చేసిన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నేతలకు ఖర్గే సూచించినట్టు తెలిసింది.

**ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దు..**

ఇటీవల కొందరు ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీ అంశం కూడా ఖర్గే వద్ద ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. ఒకరిద్దరు మంత్రుల తీరు నచ్చక జరిగిన ఈ భేటీతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయని.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దీన్ని ప్రజల్లో తీవ్రస్థాయిలో చర్చకు పెట్టిందని నేతలు ప్రస్తావించారని సమాచారం. అయితే దీనిపై ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడామని... ఏ విషయమైనా నేరుగా తమతోగానీ, అధిష్టానం పెద్దలతోగానీ మాట్లాడొచ్చని సూచించామని దీపాదాస్ మున్షీ, రేవంత్‌రెడ్డి వివరించినట్టు తెలిసింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దని, వారితో ఎప్పటికప్పుడు చర్చించుకోవాలని, రెండు, మూడు నెలలకోసారి సీఎల్పీ భేటీలు నిర్వహించుకోవాలని ఖర్గే సూచించారని సమాచారం. బీఆర్ఎస్ బలంగా ఉన్న నేపథ్యంలో ఎలాంటి వదంతులు, తప్పుడు సంకేతాలకు ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసినట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు పాలనకు పరీక్ష అని.. ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఖర్గే పేర్కొన్నట్టు తెలిసింది. పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లతో రాష్ట్ర నేతలు జరిపిన భేటీలలో కొంతమేర స్పష్టత వచ్చినట్లు తెలిసింది. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను, 20 నుంచి 25 మంది వరకు వైస్ ప్రెసిడెంట్లను నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. వర్కింగ్ ప్రెసిడెంట్లలో బీసీ, రెడ్డి, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారు ఉండాలనే భావనకు వచ్చినట్టు సమాచారం. ఇక జిల్లా నేతల ఆమోదం ఉన్న చోట్ల డీసీసీ అధ్యక్షులను ఒకట్రెండు రోజుల్లో ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.



# నేడే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తాము వరుసగా మూడోసారి విజయం సాధించడం తథ్యమని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ 2015లో 67 సీట్లు, 2020లో 62 స్థానాలు గెలుచుకుంది. అయితే, ఈసారి బీజేపీకి విజయావకాశాలు అధికంగా ఉన్నట్లు మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు స్పష్టంచేశాయి. ఢిల్లీలో 26 ఏళ్ల తర్వాత కమలం పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని అంచనా వేశాయి. వరుసగా రెండుసార్లు ఘోర పరాజయం మూటగట్టుకున్న కాంగ్రెస్ ఈసారి ఆప్, బీజేపీలతో గట్టిగానే తలపడింది. అధికారం దక్కకపోయినా కొన్ని సీట్లయినా వస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశలు పెట్టుకున్నారు.

కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు

ఓట్ల లెక్కింపునకు ఒక్కరోజు ముందు ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. బీజేపీ 'ఆపరేషన్ కమలం' ప్రారంభించిందని, తమ అభ్యర్థులను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తోందని, ఒక్కొక్కరికి రూ.15 కోట్ల చొప్పున నగదు, మంత్రి పదవులు ఇవ్వజూపిందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించడం సంచలనం సృష్టించింది. అధికారం సొంతం చేసుకోవడానికి బీజేపీ అడ్డదారులు తొక్కుతోందని ఆయన మండిపడ్డారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని, లేకపోతే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనాకు సైతం ఫిర్యాదు చేశారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై వి.కె.సక్సేనా స్పందించారు. నిజాలు నిగ్గుతేల్చడానికి ఏసీబీ దర్యాప్తు జరపాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఫిరోజ్‌షా రోడ్డులోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన అందుబాటులోకి రాలేదు. దాంతో అధికారులు లీగల్ నోటీసు జారీ చేశారు. ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని పేర్కొన్నారు.

# కాసాని ఐలయ్య సేవలు ప్రజలు, సిపిఎం పార్టీ మర్చిపోలేనివి : బత్తుల వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్,బూర్గంపాడు, ఫిబ్రవరి 7.

ఉద్యమాల నిర్మాత కాసాని ఐలయ్య సంతాప సభ సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో పాపినేని సరోజన అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా జోహార్లు ఐలయ్య మీ ఆశయాలని సాధిస్తామని అన్నారు. అనంతరం మాట్లాడుతూ కాసాని ఐలయ్య 1978లో వరంగల్ జిల్లా నుండి సుజాతనగర్ ప్రాంతానికి ఆర్.ఎం.పి గా పనిచేస్తూ ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రజల్ని అడిగి తెలుసుకునేవారని,కూలి దోపిడీ బానిసత్వం ఎస్సీ ఎస్టీలను అంటరానుతనంగా కుల వ్యవస్థను గురి చేయటం నిలువు దోపిడీ చేస్తున్న భూసాములపైన ప్రజలతో తిరుగుబాటు చేస్తూ సిపిఎం పార్టీలో కీలక పాత్ర పోషించారన్నారు. జూలూరుపాడు మండలం ఏనుకూరు, సుజాతనగర్, అన్నపరెడ్డిపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజలలో ఎంతో ఆదరణ పొందిన నాయకుడుగా మరణించడం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.సిపిఎం పార్టీకి తీరని లోటు అని, అందరిని కదిలించి వేతనం పెంచే కూలి రేట్లు పోరాటంలో ఇళ్ల స్థలాల పోరాటం పోడు భూముల సమస్యల పై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ఐలయ్య కీలక పాత్ర పోషించి సమస్యల్ని పరిష్కారం అయ్యే విధంగా చేయడం జరిగిందని, అధికారులని సమస్యల పైన నిలదీసే వారని, ప్రజల పక్షాన నిలబడే వారని ఎక్కడ ఏ సమస్య ఉన్న భార్యాభర్తలు బయలుదేరి ఆ గ్రామానికి వెళ్లి ఆ ప్రాంతంలో వారి సమస్యల పైన పనిచేసి వ్యవసాయ కార్మిక



కుటుంబాల దగ్గర భోజనం చేసి వారి ఇళ్లలోనే ఉండేవారని, కొన్ని బూర్జువా పార్టీలతో పాటు మరికొందరు ఐలయ్య ని చంపటానికి అనేక అత్యాకాండ రాజకీయాలు చేసిన వారిని కూడా సేదించి ఇప్పటిదాకా ఉద్యమాల పని చేశారన్నారు. ఉద్యమ పోరాటం ఫలితంగా ప్రజల్లో మచ్చలేని నాయకుల్లాగా నిలుచున్నారని అలాంటి గొప్ప నాయకుడు లేకపోవడం చింతిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరావు, పాషా, పాపినేని చందర్రావు, రాములు ,తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంతోనే 'నిక్షయ్ శివిర్' ప్రణాళిక : ప్రభుత్వ వైద్యాధికారిణి దుర్గాభవాని.

జన సముద్రం న్యూస్ , పినపాక, ఫిబ్రవరి 7.క్షయ (టీబీ) మహమ్మారిని తరిమేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి దుర్గాభవాని తెలిపారు.నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 సంవత్సరం పూర్తయ్యే నాటికి దేశంలో క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు . క్షయ అంటువ్యాధి కావడంతో ఒకరి నుంచి మరొకరికి సోకకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం 'నిక్షయ్ శివిర్' కార్యక్రమానికి శ్రీ కారం చుట్టిందని, ఇందుకు 100రోజుల ప్రణాళిక తయారు చేసిందని తెలిపారు. ప్రత్యేకంగా ఎక్స్ రే ద్వారా చెస్ట్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు.టీబీ మహమ్మారి ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,చాలామంది పరీక్షలు చేసుకునేందుకు ముందుకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు, వారితో సఖ్యతగా ఉన్నవారికి సోకుతుందన్నారు.ఈ వ్యాధి ముదిరితే మరణాలు సంభవించే అవకాశాలున్నాయన్నారు. మందులు సకాలంలో వాడితే ఆరునెలల్లోపు వ్యాధి నయమవుతుందన్నారు . ఇందులో రెండు రకాల వ్యాధి ఉండగా, ఊపిరితిత్తుల కు వచ్చిన వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. ఇతర శరీర భాగాలకు వచ్చిన టీబీ



విస్తరించకుండా ఉంటుందన్నారు. వెంట్రుకలు, గోళ్లు మినహా అన్ని భాగాలకు టీబీ వ్యాపిస్తోందని ప్రజలకు హామీ అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో ఎక్స్ రే టెక్నీషియన్ లహరి, టీపీ అలర్ట్ ఇండియా ఎన్జీవో వెంకటేశ్వర్లు, టీవీఎస్టిఎస్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, ఎమ్మెల్యే హెచ్ పి సుష్మ, రామరాజు, ఏఎన్ఎంలు ఈశ్వరి, నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు

# ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా హైదరాబాద్‌లో జరుగు మహా ధర్నాను జయప్రదం చేయండి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.07)జనసముద్రం న్యూస్ భువనగిరి:-కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెటని ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈ నెల 10న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మహా ధర్నా" లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద హైదరాబాదులో జరిగే "మహాధర్నా" ను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి " కరపత్రం " ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రజల జీవితాలకు,శ్రామిక ప్రజల బతుకుదెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇంత మొండిగా బరితెగించి ప్రజావ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్న నేపథ్యంలో రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు,శ్రామికులు,ఇతర ప్రజానీకం ఐక్యంగా పోరాటాలు నిర్వహించటం తప్ప మరో మార్గం లేదన్నారు.సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ఊతమిచ్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థూల జాతీయోత్పత్తి అంచనాలు భిన్నంగా పడిపోయాయని చెప్పారు.దీనికి కారణం ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడమే నన్నారు.ఈ కాలంలో నిత్యజీవితావసరాల సరుకులను సాధారణ ప్రజలు పెద్దగా కొనుగోలు చేయలేదన్నారు.ఉద్యోగుల,కార్మికుల వేతనాలు పెరగకపోవటమే ఇందుకు కారణమని తెలిపారు.కాని ధరలు విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.అందులో ఆహార సరుకుల ధరలు మరింత గా పెరిగాయని గుర్తు చేశారు.ఇది కష్టజీవుల జీవితాలను అతలాకుతలం చేసిన చర్య తప్ప మరేమిటని ప్రశ్నించారు.ఉపాధి,నిరుద్యోగ సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన,కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అన్యాయమన్నారు.విభజన హామీ చట్టంలోని అంశాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పదేండ్ల తర్వాత కూడా పరిష్కరించే



చర్యలు తీసుకోకపోవడం మోసం కాక మరేమిటని ప్రశ్నించారు.వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసగించిందని విమర్శించారు.బీమా రంగంలో ఎఫ్‌డీఐలను 74 శాతం నుంచి 100 శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనం చేయడమేనని చెప్పారు.ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం సహకరిస్తామని బడ్జెట్‌లో ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని అందులో భాగంగా హైదరాబాదులో జరిగే మహాధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్,ఐలు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కుమార్,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్,తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఏదునూరి మల్లేశం,ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మైలారం శివ,జిఎంపిఎస్ మండల నాయకులు కడారి కృష్ణ,వివిధ ప్రజా సంఘాల నాయకులు గంగనబోయిన బాల్ నరసింహ,గంగనబోయిన పాండు,చేగూరి రాజు,ఎదునూరి సత్తయ్య,శ్రీరాం నర్సింహ,పన్నాల దయాకర్ రెడ్డి,పన్నాల మోహన్ రెడ్డి,ఆకుల శంకరయ్య,గోగు బాల నరసింహ,గోగు అయిలయ్య,కొక్కల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సక్కర్ మిషన్ తో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు

**రూ.8 కోట్లతో జరుగుతున్న పనులు**

**పనులను పరిశీలించిన సిజీఎం సుజాత,కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.07)జనసముద్రం న్యూస్ ఉప్పల్ సర్కిల్ లో జరుగుతున్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను మెట్రో వాటర్ వర్క్స్ సిజిఎం సుజాత,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.రామంతాపూర్ కాలనీల నుంచి ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని ఎస్టీపీకి వచ్చే ట్రంక్ లైన్ ను క్లీనింగ్ చేయకపోవడంతో ఇక్కడి కాలనీవాసులకు శాపంగా మారింది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ట్రంకు లైన్ క్లీనింగ్ కోసం రూ.8 కోట్ల నిధులను మంజూరు చేయించారు.రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ ట్రంకు లైన్లో సూపర్ సక్కర్ అనే మిషన్ తో క్లీన్ చేస్తున్నారు.వాటర్ వర్క్స్ ఎండి అశోక్



రెడ్డి సూచన మేరకు సిజియం సుజాత శుక్రవారం ఉప్పల్లో సర్కిల్లో జరుగుతున్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఉప్పల్ సర్కిల్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా సుజాత తెలిపారు.ఇదే తరహాలో నగరంలో మిగతా ప్రాంతాల్లోనూ పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో జిఎం సంతోష్, డీజీఎం రజినీకాంత్ రెడ్డి,పాసాల లూకాస్,నాగేశ్వరరావు,సల్ల ప్రభాకర్ రెడ్డి, మధుబాబు ,సందీప్, భాస్కర్,సురేందర్ రెడ్డి,బ్రహ్మచారి,సుధాకర్,అశోక్ గౌడ్,నారాయణ, శేఖర్ మేస్త్రి, శంకరయ్య, రమణారెడ్డి,విజయ్,అచ్చిరెడ్డి,యాదగిరి,మీసాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.07)జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అర్కలగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట,నవగ్రహ,ప్రతిష్ఠ కార్యక్రమ మహోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్,తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,కౌన్సిలర్ లక్కిరెడ్డి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి,బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టు క్రికెట్ టోర్నీలో పాల్గొన్న జిల్లా ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్.

జనసముద్రం న్యూస్, పినపాక,ఫిబ్రవరి 7.

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది. జర్నలిస్ట్ కప్ ఐదో రోజు ఫైర్ ఆఫీసర్స్ వర్సెస్ బి టి పి ఎస్ ఉద్యోగుల మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా జిల్లా ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్ మ్యాచ్ లో పాల్గొని బ్యాటింగ్ చేసి అలరించారు. ఫైర్ డిపార్ట్మెంట్ ప్లేయర్ లను ఉత్సాహపరిచారు. అనంతరం ఈ మ్యాచ్ లో గెలుపొందిన ఫైర్ డిపార్ట్మెంట్ ప్లేయర్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులతో టోర్నమెంట్ నిర్వహించాలనే ఆలోచన బాగుందని, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఒకే వేదికపై కలవడం ద్వారా స్నేహ భావం పెరగడంతో పాటు శాఖల మధ్య సమన్వయం ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ టీమ్ సభ్యులు బిల్లా నాగేందర్, భూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, ముక్కు మహేష్ రెడ్డి, సనప భరత్, కొంపెల్లి సంతోష్, కోటి, దిలీప్, నగేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.07)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు శ్రీరామ ఫంక్షన్ హాల్లో కొండమడుగు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అదేపు ఆంజనేయులు మేనకోడలు నందిత వర్షిణి - శ్రీకాంత్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి వాకిటి గణేష్ రెడ్డి,మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్,కొండమడుగు మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్,మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,సిపిఎం నాయకులు ఏర్కలి భిక్షపతి గౌడ్,మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడెం కిరణ్ కుమార్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి.మున్నా,మాజీ వార్డు సభ్యులు కడెం జంగయ్య,సీనియర్ నాయకుడు మట్ట లింగం గౌడ్,ఉటికొండ శ్రీను,కాదిగల్ల బాబురావు,సిద్దుల సందీప్,ఎర్కాలి లక్ష్మణ్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది.

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 7 జనసముద్రం న్యూస్.ఈరోజు కొడంగల్ తాలూకా ప్రజా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు యు రమేష్ బాబు మరియు మహిళల సమక్షంలో ఎస్సీ కాలనీ 12వ వార్డులో త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి యు రమేష్ బాబు మాట్లాడుతూ త్యాగమూర్తి రమాబాయి మనకోసం మన భవితరాల కోసం తన నలుగురు పిల్లలు చనిపోయిన పర్వాలేదు కానీ నా భారత దేశంలో బడుగు బలహీన వర్గాల పిల్లలు ఏడు కోట్ల మంది నా బిడ్డలు చీకటి మబ్బులో కమ్ముకపోయారు కాబట్టి వాళ్లను వెలుగులోకి తీసుకువచ్చి చైతన్యం నింపాలని బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి చెప్పిన త్యాగమూర్తి రమాబాయి కాబట్టి ప్రతి ఒక్కరి ఇండ్లలో రమాబాయి అంబేద్కర్ ఫోటోలు ఉండాలని వాళ్ళ నాదర్శంగా తీసుకొని వాళ్ళ అడుగుజాడల్లో నడవాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పి వెంకటయ్య పి మల్లమ్మ జీ భారతి ఈ కృష్ణవేణి డి సరస్వతి యూ శోభ డి శిరీష డి అంజమ్మ డి వెంకటమ్మ కే పద్మ యు అంజమ్మ డి శాంతమ్మ జి అంజమ్మ ఎన్ నరసమ్మ దోమ లక్ష్మి కేశవ పి ఆశమ్మ ఎం కిష్టమ్మ ఎం రేణుక తదితరులు పాల్గొన్నారు.



# టీజేయు రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**-మందకృష్ణ మాదిగను సత్కరించిన టీజేయు యాదాద్రి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.07)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన టీజెయు 2025డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు.అనంతరం సన్మాన కార్యక్రమంలో భాగంగా వారిని శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జనతా టీవీ రిపోర్టర్,తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసియుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు మత్యాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ సర్టిఫికెట్లతో నకిలీ ఎంబీబీఎస్ లు ఆర్ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం పట్టించుకోని అధికారులు

జన సముద్రం న్యూస్ కామారెడ్డి ఫిబ్రవరి 7

కామారెడ్డి జిల్లా మండల స్థాయి ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటల్ పట్టించుకో వాడం లేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా స్థాయిలోని ప్రైవేట్ హాస్పిటల్లోని గత కొన్ని కాలంలో ఆరు నెలల క్రితం కొన్ని ప్రైవేట్ హాస్పిటల్లో ఎంబీబీఎస్ డాక్టర్ గా చలామణి అయిన విషయం తెలిసింది నకిలీ సర్టిఫికెట్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడి దొరికిపోయిన డాక్టర్ కామారెడ్డి జిల్లాలోని అయిన రోజు రోజుకు మండల స్థాయిలో పుట్టగొడుగుల రకరకాల పేర్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అన్ని వెలుగులోకి వస్తున్నాయి ఇందులో నకిలీ డాక్టర్ ఎందరో మరి పైన మెడికల్ పట్టించమని వైనం ఒక్క రోజున ఒక పక్కన మండల స్థాయికి ప్రభుత్వ హాస్పిటల్ హాస్పిటల్ లో ఉండి కూడా ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ పట్టించుకోవడం లేదు ప్రజలను ఒకవైపులా ప్రభుత్వ పాలకులు ఇలాంటి వస్తువులు అందించక ప్రజలు అందరకంలో ఉండే ప్రభుత్వ దావకారణం మంచిగా చేసి సేవకులు రోజురోజుకు ప్రైవేట్ దావకానల పాలై పోతున్నారు వారిని అరికట్టి ప్రభుత్వ ఆసుపత్రిలోమెరుగు చేసేలా ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము



# వాహన చోదకులకు అవగాహన సదస్సు

## -ఎస్సై ఆధ్వర్యంలోజాతీయ రోడ్డు భద్రత చర్యల అవగాహనకార్యక్రమం

జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 7:(కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద స్థానిక ఎస్సై అభిలాష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా చర్యల అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించారు. వాహన చోదకుల అజాగ్రత్త, సరియైన రక్షణా చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలకు గురవుతూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్సై అభిలాష్ ఆవేదన చెందారు. జాతీయ రోడ్డు భద్రత చర్యల కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారముగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు గాను తగిన అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.హెల్మెట్ ధరించి బైక్ నడిపి రక్షణ పొందాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సిట్ బెల్టు ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడడం కాని, మద్యం సేవించి వాహనం నడప రాదని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయడం ప్రమాదకర మనీ అలాగే చట్టరీత్యా నేరం అవుతోందని అన్నారు.రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరం తోపాటు చట్టరీత్యా నేరం అని పేర్కొంటూ, మైనర్ వ్యక్తులు డ్రైవింగ్ చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. వేగము కన్నా ప్రాణం



మిన్న అన్నట్లుగా, అతివేగం ప్రమాదకరం అవుతుంది కనుక రహదారి ప్రక్కన పేర్కొన్న విధంగా వేగంతో మాత్రమే వెళ్లాలని లేకపోతే జరిమానాలు ఆపై చట్టరీత్యా చర్యలకు గురికావలసి వస్తుందని అన్నారు.నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలుపరాదని, అలా పార్కింగ్ చేస్తే జరిమానా విధించబ ఉందని తెలిపారు.ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం, సురక్షితంగా జీవిద్దాం అని ప్రజలకు కోహెడ ఏసై అభిలాష్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య, పోలీస్ కానిస్టేబుల్స్ రాజు, రమేష్, గ్రామస్తులు ఖమ్మం వేంకటేశం, గుగ్గిళ్ల శ్రీనివాస్, చేపూరి తిరుపతి, బండారి సాయి,యంసాని దర్గరెడ్డి, పొన్నాల రవీందర్, సంజీవ్, బస్వరాజు రాజశేఖర్, వేముల రమేష్, తదితరులున్నారుబి



# యాదాద్రి జిల్లాలో హల్చల్ సృష్టించిన అడవి దున్న మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.07)జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో కొద్ది రోజులుగా హల్చల్ సృష్టిస్తున్న అడవి దున్నను అడవి శాఖ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు.శుక్రవారం ఉదయం బీబీనగర్ మండలం జంపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో అడవి దున్న తిరుగుతున్నట్లు స్థానికులు చెప్పడంతో అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో గాలించగా భువనగిరి మండలం రెడ్డినాయక్ తండా శివారులోని ఓ గుట్టపై సంచరిస్తూ కనిపించింది.చాకచక్యంగా దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్న అటవీ శాఖ అధికారులు అది మృతి చెందినట్లు తెలిపారు.కాగా రెండు రోజుల నుండి విపరీతంగా తిరగడంతో దున్న అనారోగ్యానికి గురై చనిపోయిందని జిల్లా అధికారి పద్మజారాణి పేర్కొన్నారు.ప్రభుత్వం నియమ నిబంధనలకు అనుగుణంగా పంచనామా నిర్వహించనున్నట్లు చెప్పారు.



# ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ సంఘం నేతలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ పట్టణ పరిధిలో స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో ఇటీవల నూతనంగా నియమి తులైన టియుడబ్ల్యూజే హెచ్-143 పట్టణ కమిటీ నాయకులు శుక్రవారం మహ బూబాబాద్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పట్టణ కమిటీ నాయకులకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, ఇరుకుల కిరణ్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్యదర్శులు గుంటి శ్రీధర్, బండి రాజ్ కుమార్, సభ్యులు యాకూబ్ పాషా, ఆకుల నవీన్, సీనియర్ జర్నలిస్టులు పల్లె శ్రీనివాస్, సత్యం, దొంత పురుషోత్తం పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ కాపాడుకోవడానికే ఈ కుల గణన, ఇది సమగ్ర కుల సర్వే కాదు అగ్ర కుల సర్వే

**రాజ్యం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంత కాలం బీసీ,బడుగు బలహీన వర్గాలు భానిసత్వమే**

**మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత సామజిక వేత్త**

**బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి**

**మహబూబాబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు**

**ముంజాల రాజేందర్ గౌడ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు బీసీ రాజ్యాధికార సమితి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూకుల గణన రాహుల్ గాంధీ గారు తెలంగాణ లో కుల ఘణన సమగ్రం గా చేయాలనీ ఆదేశిస్తే.. కుల ఘన నా తప్పుల తడక గా కుల గణన అని ఈ డెడికేషన్ కమిషన్, డెడికేషన్ గా చేయలేదు,కుల ఘననా సమర్థవంతంగా జరగలేదుఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ కాపాడడానికే ఓసి జనాభా 6%వున్నా జనాభా ను 13.31% తప్పుగా చూపిస్తున్నారు అసలు సర్వే లో పాల్గొన్నండి ఓసి వర్గాలే వాళ్ళ ఆస్తులు ఎక్కడ బయట పడుతాయో అని సర్వే లో పాల్గొనలేదు ఇది ఒక రాజకీయ కుట్ర 78సంవత్సరాలనుండి బీసీ లను అన్ని ప్రభుత్వాలు మోసం చేసి, దగా చేసి కొన్ని వర్గాలు మాత్రమే ఫలితం పొందుతున్నాయి ఇకనైనా బీసీ లు ఆధిపత్య కుట్రలను తిప్పికొట్టాలి బీసీ లు ఎస్ టి ఎస్ సి మైనార్టీ వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాదించాలి అన్నిటికి పరిస్కారం రాజ్యాధికారమే ఏ రాజకీయ పార్టీ అయినా ఆధిపత్య వర్గాలదే పై చేయి ఏ పార్టీ లో వున్నా బీసీ లకు ఓటు ద్వారా ఆధిపత్య కులాలకు, పార్టీలకు బుద్ది చెప్పుదాం,ఇప్పటికైనా బీసీ లు బానిస బతుకుల నుండి విముక్తి పొందండి మండల్ కమిషన్, మురళీదార్ కమిషన్, 52%బీసీ జనాభా ఉందని చెప్పయీ, 2014లోనే 52%వున్నా జనాభా 2024లో 46%నికి ఎలా తగ్గుతారు, తెలంగాణ లో ఓసి కులాల జనాభా 6%ఉంటే 13.31%చూపిస్తున్న కొమ్ము కాసే వర్గాలు, కుల ఘననా సర్వే లో పాల్గొనంది ఓసి ఆధిపత్య కులాలే వారి ఆస్తులు ఎక్కడ బయట పడుతాయో అని భయం తో ఓసి వర్గాలు సర్వే లో లేరు కానీ వారిని 13.31%చూపించుతున్నారు ఇది బీసీ లను వంచించడమే బీసీ కుల ఘననకు, రెడ్డి మంత్రి చైర్మన్ ఉంటాడా శాసనసభలో బీసీ ఎమ్మెల్యే లు మాట్లాడక పోవడం బానిసత్వానికి



నిదర్శనందీనిని మళ్ళీ పరదర్శకంగా సర్వే చే ఇంచాలి, చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్ పెట్టాలని, మేమెంతో మాకు అంత వాటా ప్రకారం, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లతో పాటు విద్య, ఉద్యోగ లో కూడా మా వాటా ప్రకారం రిజర్వేషన్స్ ఇవ్వాలని చట్టసభలలో కూడా మా జనాభా దమాషా ప్రకారం చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్,డిమాండ్ చేశారుతెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న కుల ఘనంగా సమగ్రం గా జరిగింది అని మీరు భావిస్తేతెలంగాణ లో వున్నా అన్ని కులాలకు రిఫరెండం పెట్టండి.. ఒక వారం రోజులు టైమ్ ఇవ్వండి ఈ కుల గణనలో ఎవరు పాల్గొనలేదో వారికీ విద్య, ఉద్యోగాలలో,రాజకీయ లలో రిజర్వేషన్స్ వర్తించయని,తెలంగాణ రాష్టం లో ఉన్నట్టు కాదు.అని చెప్పి తెలంగాణ ప్రజలకు టైమ్ ఇవ్వండి అప్పుడు తెలుస్తుంది మీరు చేసింది సమగ్రంగా వుందా లేదా అని.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్, అధికార ప్రతినిధి జంపన్న, దొంతు శ్రవణ్, శ్రీను, సతీష్, వీరన్న బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నరు,



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీలో కోట్టెం పాపారావు సుజాత దంపతుల కుమారుడు ప్రవీణ్ దివ్య వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిష్కరాజు ఏప గౌరయ్య సురబాక కోటయ్య వాసం యాకోబు చింత బాబు వాసం సత్యనారాయణ అల్లెం సాంబశివరావు అల్లెంకృష్ణ అల్లె%శీ% అనూక్ బచ్చల కృష్ణ చాపల వెంకన్న యాలం సారయ్య కొట్టెం నారాయణ ఎల్లంకి రమేష్ పంజాల రాజేష్ ఏప నాగరాజ్ ఇరప కమలాకర్ అల్లెం రవిబాబు ఏప రాంబాబు కొట్టెం సతీష్ వజ్జా రాజేష్ ఇరప నాగన్న అల్లెం మహేష్ అల్లెం రవీందర్ బంధుమిత్రులు పాల్గొన్నారు



# నందిగం సురేష్ వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 07, వీరులపాడు మండలం జయంతి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగం సుబ్బారావు గారి కుమారుడు సురేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు అనంతరం వారి కుటుంబ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి సిఓఇ ప్రతిభ కేంద్రంలో

## - ప్రాజెక్ట్ రెస్క్యూప ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కరీంనగర్(జనసముద్రం న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం, అలుగునూర్, కరీంనగర్ నందు తేదీ:07.02.2025 న కళాశాల ప్రధానాచార్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, టి.శివప్రసాద్ మరియు కళాశాల సూపరింటెండెంట్ జి.శ్రీనివాస్ గారి ఆధ్వర్య ములో ప్రాజెక్ట్ రెస్క్యూప ఇండి యా ఫౌం డేషన్ వారు మానవ అక్రమ రవాణా గు రించి విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భ ముగా ప్రాజెక్ట్ రెస్క్యూప తెలంగాణ రిప్రెసెంటేటివ్ ఏ.ఆనంద్ కుమార్ (కౌన్సిలర్ రిజిస్టర్) ముఖ్య అతిధి గా విచ్చేసి నేటి సమాజములో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మానవ అక్రమ రవాణా గురించి ప్రపంచ వ్యాప్తముగా జరుగుతున్న మానవ నష్టం గురించి అధిగమించవలసిన సూచనలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఘట్కేసర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.07)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పలు వివాహ శుభకార్యలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ముల్లి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.07)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సురకంటి సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోట్టోల శ్యామ్ గౌడ్.వారితోపాటు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి,తుపల్లి కొండల్ రెడ్డి,కొలను నిఖిల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుడు బానోత్ రవి తండ్రి దశదినకర్మకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహాబూబబాద్ జిల్లా గూడూరు మండలం రేగడి తండ, ముచ్చర్లలి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు బానోత్ రవి తండ్రి దశదినకర్మకు హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ప్రమార్శించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో వారి వెంట సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య ఎర్రంశెట్టి అశోక్,బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, బిఎస్పీ జిల్లా ఇన్చార్జి దార ప్రసాద్ రావు, బిఎస్పీ జిల్లా కార్యదర్శి గుగులోత్ నరేష్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్,అడ్వకేట్ మోహన్ నాయక్, కొండేటి కళాధర్ పాల్గొన్నారు...



## గూడూరు ప్రభుత్వ హాస్పటల్ లో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే డా”భూక్యా మురళి నాయక్

**- ఎమ్మెల్యే విద్యార్థులకు వైద్య సేవలు చేసి తన వృత్తిని చాటుకున్న డా భూక్యా మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వెంటనే గమనించిన సిబ్బంది హుటాహుటిన గూడూరు ప్రభుత్వ తరలించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ విద్యార్థులను పరామర్శించారు.అంతేకాకుండా తానే స్వయంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి తన వృత్తిని చాటుకున్నారు.అంతేకాకుండా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ సర్కార్ విద్యకు పెద్దపీట వేస్తుందని కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నరని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు .ఇప్పటికైనా గత ప్రభుత్వంలో వ్యవహరించిన విధంగా కాకుండా, పద్ధతిలో మార్పు అవసరమని ఆయన హెచ్చరించారు.



## డా”చుక్క శ్రీ చరణ్ మృతి తీరని లోటు ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో శనిగపురం 9వ వార్డుకు చెందిన కీ”శే”చుక్క శ్రీచరణ్ హైద్రాబాద్లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం వారి కుటుంబానికి తీరని లోటని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ అన్నారు. కీ”శే”చుక్క శ్రీచరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకలు వేంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ భిక్షపతి,మాజీ వార్డ్ కౌన్సిలర్స్ హరి సింగ్, భూక్య శ్రీను మరియు పోతురాజు రాజు, , మండల నాయకులు శంతాన్ రామ రాజు,సంపంగి రామచంద్ర,నరేష్, పాపయ్య చారి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.07)

జనసముద్రం న్యూస్ భువనగిరి ఆర్డీవో ఏవో,టీజీవో.స్టేట్ కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి – నిర్మల దంపతుల కుమార్తె శ్రీనిధి – వినీత్ రెడ్డి ల వివాహం పెద్ద అంబర్పేట్ నిధి కన్వెన్షన్ లో వివాహం జరిగింది.ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,బూడిద బిక్షమయ్యగౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారివెంట బీబీనగర్ మండలం మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,కుతాడి సురేష్,వాళ్ళపు విజయ్,పళ్లేపటి కొండల్,నాగారం నరేష్,ఉన్నారు



## మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల స్థాపనకు చర్యలు తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 7 :జైపూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని జైపూర్ మండల బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రోజున జైపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు ఆధ్వర్యంలో జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బల్మూ రి అరవిందరావు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను స్థాపించాలని నిర్ణయించినట్టు తెలిపారు. వీరు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి, మూఢనమ్మకాల నిర్మూలనకు ఎనలేని కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మాజీ సర్పంచ్ ఆసంపల్లి రాజమల్లు, మాజీ ఎంపిటిసి లింగస్వామి, నేతలు సమ్మన్న, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం”

**విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం.**

**చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దు.**

**గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు**

**ధైర్యంగా ఫిర్యాదు చేయాలి .**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా మహ బూబా బాద్ టౌన్ పిఎస్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద గారు మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారుప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా( టి. సేఫ్ ) ట్రావెల్ షేప్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.ఉమెన్ పి ఎస్ ఎస్ ఐ ఆనందం విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని,రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.భరోసా విధులు, మరియు పనితీరు ఫోక్సో చట్టాల గురించి మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి సదానందం అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్లపై నోటీసులు జారీ చేయని కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**బయ్యారం మండలంలో అనధికారిక చికెన్ షాపుల కలుష్య ప్రభావం**

**కోళ్ల వ్యర్థాలను రోడ్లపై పారవేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవేందర్ డిమాండ్.**

**అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్న చికెన్ షాపులను తక్షణమే సీజ్ చేయాలి.**

**కోళ్ల వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సమస్యను పరిష్కరించాలి.**

**సమస్యను పట్టించుకోని సంబంధిత కార్యదర్శి నోటీసులు జారీ చేయాలి.**

**అదనపు పరిశుభ్రతా చర్యలు తీసుకొని, పరిసరాలను శుభ్రం చేయాలి.**

**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తూ, కోళ్ల వ్యర్థాలను నిర్దిష్ట నియమనిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై పారవేస్తున్న చికెన్ షాపులను వెంటనే సీజ్ చేయాలని దేవేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై చెత్తగా మారుతున్న కోళ్ల వ్యర్థాలు ప్రస్తుతం బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారి, ముఖ్యంగా బయ్యారం బ్రిడ్జి సమీపం, చికెన్ వ్యర్థాల కలుష్యంతో తీవ్ర సమస్యను ఎదుర్కొంటోంది. అనేక చికెన్ సెంటర్లు వ్యర్థాలను తగిన విధంగా నిర్వహించకుండా, నిర్లక్ష్యంగా రహదారిపై పారవేయడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వ్యాపిస్తోంది. దీనివల్ల ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. వర్షాకాలంలో ఈ వ్యర్థాలు నీటిలో కలిసిపడి తీవ్ర పారిశుద్ధ్య సమస్యలకు దారితీస్తాయి. పర్యావరణం కలుషితం కావడంతో పాటు, రోడ్లపై తేమ పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్థానిక ప్రజలు దీని వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజలు మాత్రమే కాకుండా, వాహనదారులు కూడా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. రోడ్లపై వ్యర్థాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతున్నాయి సూచించారు. ఈ సమస్యను గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తగిన చర్యలు తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి, బాధ్యులను శిక్షించాలని దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురిచేయడానికి ప్రజలు కూడా ముందుకు రావాలని దేవేందర్ విజ్ఞప్తి చేశారు. పర్యావరణం మరింత కలుషితం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను పరిష్కరించడంలో మరింత చురుకుగా వ్యవహరించాలని, లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని దేవేందర్ హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహాబూబబాద్ జిల్లా తొర్రూరు మండలం తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం, అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డిఓ గణేష్ ఎమ్మార్వో శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కేజీబీవీ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి . కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ.హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



## మృత్యుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

వెల్దండ,ఫిబ్రవరి,08(జనసముద్రం న్యూస్) చేర్యాుర్ గ్రామానికి చెందిన మలికేడి శంకర్ జి అనారోగ్యంతో మృతి చెందారు,ఈ విషయం తెలుసుకున్న చేర్యాుర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం కుటుంబ సభ్యులకు 6000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశరు,శంకర్ మృతి ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ,మైసయ్య,చెన్నారం సత్యం, ఎండి అలీలుద్దీన్, శ్రీను, లాలయ్య, రామరాజు, కొండలు,తదితరులు పాల్గొన్నారు



## జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పనులను ధరావత్ ప్రవీణ్ నాయక్ పరిశీలిన

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ఫిబ్రవరి 7 మండల కేంద్రంలోని మలంగి గ్రామంలో దివ్యశ్రీ ఫౌండేషన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ తన సొంత ఖర్చులతో గ్రామ సమీపంలో గల కొండపై జగదంబా దేవి సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని నిర్మాణాన్ని చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం భక్తులకు రావడానికి నూతన సీసీ రోడ్డు వెడల్పు నమూనాను తన చేతులతో మేస్త్రీకి చూయించి పనులను అతి తొందరలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## పర్సనల్ మేనేజర్ అజ్మీరా తుకారం కు వినతి పత్రం అందజేసిన బిఎంఎస్ నాయకులు



జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 7 :జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం ను బిఎంఎస్ ఒప్పంద కార్మికుల సంఘం నాయకులు కలిసి కార్మికుల సమస్యల పై వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా బిఎంఎస్ ఒప్పంద కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 17 2024న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో కార్మికులకు సంబంధించిన కొన్ని ఒప్పందాలను సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం అంగీకరించిందని,ఆ ఒప్పందాలను పవర్ మెక్ కంపెనీ అమలుచేయాలని సింగరేణి అదేశించిందని,పవర్ మెక్ కంపెనీ యాజమాన్యం వాటిని నెరవేర్చకుండా తాత్సారం చేస్తూ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. చీఫ్ లేబర్ కమిషన్ ఒప్పందాలను త్వరితగతిన అమలు చేయాలని ఎస్టిపిపి కార్యాలయానికి వెళ్ళగా ఈడి లేనందున పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం కు అందజేశామని తెలియజేశారు. పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం పవర్ మెక్ కంపెనీ తో మాట్లాడి త్వరితగతిన అమలయ్యే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.అనంతరం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎహెచ్పి హౌస్ కీపింగ్ విభాగంలో పని చేస్తున్నటువంటి ఎండి చాంద్ పాషా ను ఆధార్ కార్డు లో దొర్లిన పొరపాటు వల్ల విధులనుండి తొలగించారని,దానికి చాంద్ పాషా తన చదువుకున్న గవర్నమెంట్ స్కూల్ నుండి సర్టిఫికెట్ తెచ్చారని,వాటిని తుకారాం కు ఆందజేశామని తెలిపారు. ఎండి చాంద్ పాషా ను వెంటనే విధుల్లోకి తీస్కునే విధంగా ప్రయత్నిస్తానని పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి బిఎంఎస్ సెక్రటరీ దుస్సా భాస్కర్, చిలకానివెంకటేష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం

## రైతు బాగుంటేనే దేశ ప్రగతి సాధ్యం

## వ్యవసాయాన్ని ఉపాధి హామీ కి అనుసంధానం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చా.

### మాజీ మంత్రి పల్లె,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ,జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 07:-వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సమైక్య ఆధ్వర్యంలో రూ.15 లక్షల తో నిర్మించిన వ్యవసాయ గోదామును శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ,మన దేశంలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ పంటల సాగులో దేశానికి,రాష్ట్రానికి ఎక్కువగా ఆదాయం వీటి నుంచే లభిస్తుందని పేర్కొన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని మన పూర్వీకులు చెప్పిన మాటలు అక్షర సత్యం అన్నారు.నేటి పరిస్థితుల్లో వ్యవసాయం చేయడానికి ఎక్కువ మంది రైతులు మక్కువ చూపడం లేదని అందుకు కారణం పంటల సాగులో పెట్టుబడి విపరీతంగా ఖర్చులు పెరగడం వల్ల దేశంలో సాగు బాగా తగ్గిందని చెప్పుకొచ్చారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటుతో వినూత్నమైన వ్యవసాయ విధానాలకు శ్రీకారం చుట్టడంతో కొంతవరకు సత్ఫలితాలనుస్తోందని తెలిపారు.నల్లమాడ మండలంలో ఏర్పాటైన వ్యవసాయ ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమాఖ్య ఆధ్వర్యంలో స్థాపించిన ఈ సమైక్య అతి తక్కువ కాలంలోనే సుమారు 7 కోట్ల మార్కెటింగ్ చేపట్టడం అభినందనీయం అన్నారు.ఈ సమైక్య ద్వారా సుమారు 16 లక్షలు లాభాలు సాధించిందంటే వారు వ్యవసాయ విధానంలో నూతన సాంకేతిక విధానాలతో సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనం అన్నారు.ఇలాంటి రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఎక్కువగా ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని అందుకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రాయితీతో డ్రిప్పు స్పింకర్లు ఎరువులు,విత్తనాలు వ్యవసాయ పరికరాలను అందజేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశార.ఈ సంఘాల ద్వారా రైతులకు మరింత తక్కువతో డ్రిప్పు స్ప్రింకర్లు విత్తనాలు ఎరువులు అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అంతేకాకుండా వ్యవసాయ పంటలకు నేరుగా డ్రోన్లు ద్వారా పంటలకు పిచికారి చేసేందుకు ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు అద్దెకిచ్చే ఏర్పాటు కూడా జరుగుతొందన్నారు.రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో ఎక్కువ మంది రైతులు పంటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈరోజు రైతు అంటే వారి మగపిల్లలకు ఆడ బిడ్డను ఇచ్చేందుకు ఎవరు ముందుకు రావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ రైతాంగం ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగం పై ప్రత్యేక దృష్టి సాధించారని గుర్తు చేశారు . రైతే దేశానికి రాజు అని సమాజంలో రైతుకు మంచి గౌరవం పెంచాలనే ఉద్దేశ్యంతో వచ్చే ఏప్రిల్ మాసం నుంచి రూ.20 వేలు రైతులకు పంట పెట్టుబడి సాయం కింద అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాసాటి పంటలు సాగు చేసే విధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులను సన్నద్ధం చేస్తున్నారని తెలిపారు.వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ విధానాలను అతి సులువుగా రైతులు ఉపయోగించుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు.ఇలాంటి నూతన విధానాలకు రైతులు అలవాటు చేసుకోవాలని కోరారు.భవిష్యత్తులో వ్యవసాయం కార్పొరేట్ రంగంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.రైతులు కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేసుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని లభించే పంటలు చేయాలని వేతంగానికి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మైలేజ్ శంకర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు సూర్యనారాయణ టిడిపి సీనియర్ నాయకులు దొన్ని కోట కేశవరెడ్డి,రమణ,టెంట్ కేశవ రెడ్డి, బుట్టి నాగభూషణం,అబ్బాస్ ఖాన్, ప్రసాద్ రెడ్డి,సలాం ఖాన్,టీడీపీ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జీవి రెడ్డి ని కలిసిన కంభంపాటి అనిల్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, మాచర్ల.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన మాజీ టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి మరియు వాసవి సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల పట్టణ టీడీపీ యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ శుక్రవారం కారంపూడి వచ్చిన ఏపీ రాష్ట్ర ఫైబర్ నెట్ ఛైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు జీవి రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సత్కరించడం జరిగింది .



# జలగం శ్రీహరిని పరామర్శించిన కూటమి నేతలు

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 7, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన కూటమి నేతలు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జలగం శ్రీహరిని కట్టమూరి సతీష్, గాజుల గణేష్ , కంభంపాటి వెంకటరమణ(చంటి), తడికమల్ల రవికుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారు జలగం శ్రీహరికి అందించటం జరిగింది.

# జీవన్ తల్లి సంతోషమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, మాచర్ల.

పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో నివాసం ఉంటున్న జీవన్ తల్లి అయిన సంతో షమ్మ అనారోగ్యం కారణంతో మరణించగా వారి పార్థివ దేహానికి మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మాజీ కౌన్సిలర్ కొండూరి లెనిన్ బాబు, మోసిన్ లు సందర్శించి నివాళులర్పించారు.



# మోడల్ పంచాయతీలుగా , మద్దిరేవుల, లక్కిరెడ్డిపల్లి ఎంపిక

## ఎన్ ఐ ఆర్ డి శాఖ పరిశీలకులు ప్రసాద్

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

లక్కిరెడ్డిపల్లె నందు శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ పరిశీలకులు ప్రసాద్ లక్కిరెడ్డిపల్లి, మద్దిరేవుల గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఐ %డ% ఆర్ డి పరిశీలకులు ప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 115 గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల కార్యాచరణ చేయడం జరిగిందని వీటిలో మోడల్ గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని అన్నమయ్య జిల్లాలో లక్కిరెడ్డిపల్లె మండలంలోని లక్కి రెడ్డిపల్లె, మద్దిరేవుల గ్రామ పంచాయితీలు మోడల్ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కావడం హర్షదాయకం అని తెలిపారు. అనంతరం మద్దిరేవుల గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామ పంచాయతీ అభివృద్ధి పై గ్రామ పంచాయతీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తో ఆయన పంచాయతీల అభివృద్ధిపై చర్చించారు. మద్దిరేవుల గ్రామ పంచాయతీ అభివృద్ధి ముసాయిదా ప్రణాలికను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డినీ, సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ను ఈ సందర్భంగా అభినందించి గ్రామ అభివృద్ధి కోసంచేసిన ప్రణాళికపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు, పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఎస్ డబ్ల్యూ పీ సి అభివృద్ధి చేయడం పట్ల మరింత చొరవ చూపి గ్రామంలో విద్య, వైద్యం, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కూలీలకు వంద రోజుల ఉపాధి పనులు కల్పించాలని, రోడ్లు, త్రాగునీరు ఇంటింటికి కులాయి కనెక్షన్ ఉండేలా చూడాలని గ్రామాభివృద్ధి కి మరింత పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మద్దిరేవుల , లక్కిరెడ్డిపల్లె పంచాయతీ కార్యదర్శిలు రజనీష్ రెడ్డి, సుదర్శన రెడ్డి, మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , అడ్వకేట్ తుమ్మల వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# గురుకులం డైరీ ఆవిష్కరణ.

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల ఉపాధ్యాయ సంఘాల డైరీ నీ ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా చేతుల మీదుగా శుక్రవారం విడుదల చేశారు.ఆమె మాట్లాడుతూ .ముందు వచ్చే విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షాలలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్ సి ఓ ఆగస్టు, ప్రెసిడెంట్ గోవర్ధన్, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ హరీరం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రమా భాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిది

## -అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాందాస్

### ఘనంగా రమా భాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: ఫిబ్రవరి 07: రమా భాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిదదని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాందాస్ అన్నారు.అంబేద్కర్ మండల యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాతా రమా భాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి వందనం చేశారు. అనంతరం సంఘం అధ్యక్షులు ముల్కల రాందాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రామా భాయి అంబేద్కర్ జీవితం ప్రతి మహిళకు ఆదర్శమన్నారు. అంబేద్కర్ అమెరికా లో చదువుకునే రోజుల్లో ఎన్నోసార్లు డబ్బులు సరిపోకపోతే రామా భాయి అంబేద్కర్ వివిధ రకాల పనులు చేసి, కొన్నిసార్లు పస్తులు ఉండి కూడా అవసరమైన డబ్బులు సర్దుబాటు చేసిందని గుర్తు చేసుకున్నారు. తన నలుగురు పిల్లలను పోగొట్టుకుని నేడు బహుజన సమాజానికి హక్కులు, అధికారాలు అందించిన అంబేద్కర్ వ్యక్తిత్వ వికాసంలో రామా భాయి పాత్ర మరువలేనిదన్నారు.అంబేద్కర్ రచించిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' గ్రంథాన్ని రామా భాయి అంబేద్కర్ కు అంకితం చేశారన్నారు. సాధారణ అంబేద్కర్ నుంచి డాక్టర్ అంబేద్కర్ గా మారడానికి రామా భాయి అంబేద్కర్ చేసిన త్యాగమే కారణమన్నారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భైరం రవి, జిల్లా నాయకులు చాతరాజు రాజన్న,ధర్మన్న, నారాయణ,బీ సీ జే ఏ సీ నాయకులు హనుమండ్ల శంకర్,మాజీ మండలాధ్యక్షుడు నర్సయ్య,నాయకులు పెండెం సత్తన్న,చుంచు రమేష్,శామన పెల్లి కిషన్,మినుముల జనార్ధన్,అడ్లూరి దేవేందర్, శ్రీధర్, మహేందర్, బానేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై పత్తి వాహనాల నిలుపుదల

జన సముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 7: చెన్నూరు-మంచిర్యాల ప్రధాన రహదారిపై పత్తి వాహనాలు నిలపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం, కిష్టంపేట వద్ద గల పత్తి మిల్లుకు వందల సంఖ్యలో పత్తి అమ్మటానికి వాహనాలు వస్తున్నాయి, వాటిని పత్తి పత్తి మిల్లులో నిలుపవలసి ఉన్న వాటిని రోడ్డుపై నిలపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది చెన్నూరు-మంచిర్యాల ప్రధాన రహదారి కావడంతో రోజు వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తాయి కాబట్టి అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై వాహనాలు నిల్పకుండా చర్యలు తీసుకోవాలని పత్తి అమ్మడానికి వచ్చే రైతులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# ఘట్కేసర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ని ఘనంగా సన్మానించిన ఈడబ్ల్యూఎస్ కాలనీవాసులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.07)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ బాలాజీ నగర్ లో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ్ రెడ్డి నివాసం వద్ద ఈడబ్ల్యూఎస్ కాలని వాసులు ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా 9వ వార్డ్ కు మరియు ఘట్కేసర్ కి చేసిన సేవలను గుర్తుంచి,కేక్ కట్ చేయించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి మాట్లాడుతూ కాలిని లో ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పుకొచ్చారు.అదేవిధంగా 9 వ వార్డ్ ప్రజలు నా మీద నమ్మకం పెట్టుకొని నాకు ఓటు వేసి గెలిపించినందుకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్బాగోని నాగరాజు,విరీష్,నజీర్,బండారి రాందాస్,లక్ష్మయ్య,నర పోచయ్య,వెంకటేష్,నరేష్,అడిల్,శివ,సదా సాయి, వేణు, గణేష్, కృష్ణా, ప్రవీణ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం08, ఫిబ్రవరి,2025

## లక్కిరెడ్డిపల్లి మండలం లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పర్యటన





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7 అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం లో ఈ క్రాప్ తనికి లో భాగంగా కోనంపేట గ్రామంలోనీ మామిడి తోటలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

రీ సర్వే సక్రమంగా నిర్వహించి ప్రతిరైతుకు సరైన హద్దులు చూపించాలని అలాగే రి సర్వే కి వెళ్ళే ముందు ప్రతిరైతు కి మూడు రోజులు ముందుగానే నోటీసు లు జారిచేసి వారు కానీ వారి కుటుంబ సభ్యులు కాని అందుబాటు లో ఉండేలాగా చూసుకోవాలన్నారు.

లక్కిరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనికి చేసి తహసీల్దార్ శ్రీనివాసులు సమక్షం లో వీఆర్వో ల ద్వారా పలు రకాల ఫైల్స్ ను తెప్పించు కుని పరిశిలించివీఆర్వోలు,సిబ్బందిపనితీరుమెరుగుపరుచుకోవాలని వారికి తగు సుచనలు చేసి వీలైనంత త్వరగా ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు.

లక్కిరెడ్డిపల్లి లోని ప్రజలు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగ ఆయన సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఈ పర్యటనలో దూప్యూటి తహసీల్దార్ హరిప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ మరియు మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి ,హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## మనీషా విద్యానికేతన్ స్కూల్ 30 వ వార్షికోత్సవం మరియు ఫేర్వెల్ డే, కార్యక్రమం







లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7: లక్కిరెడ్డిపల్లి లోని మనీషా విద్యానికేతన్ స్కూల్ నందు శుక్రవారం పాఠశాల వార్షికోత్సవంతో పాటు 10 తరగతి పిల్లలకు ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించారు

స్కూల్కరస్పాండెంట్కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ మనిషా స్కూల్ స్థాపించి 30 సంవత్సరాల అయిన సందర్భంగా మా స్కూల్లో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు , మా పాఠశాల నుండి బయటకు వెళ్లి ప్రయోజకులైన విద్యార్థులకు, మా స్కూల్లో చదువుకున్న, చదివిస్తున్న తల్లిదండ్రులకు మా స్కూల్ తరఫున వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నాడు అలాగే 10వ తరగతి పిల్లలు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆయనకోరాడు విద్యతోపాటుసత్ప్రవర్తన కలిగి ఉండి మీరుచేరినవిద్యాసంస్థలకు,మీతల్లిదండ్రులకు,మనస్కూల్కుమంచిపేరుతీసుకురావాలనిసూచించాడు

9వ తరగతి పిల్లలు పది వాళ్ళను ఆదర్శంగా తీసుకుని వాళ్లు ఏ విధంగా అయితే చదువులో మంచి మార్కులతో పాటు పెద్దలతో, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో, గౌరవంగా మెలిగారో అలాగే మీరు కూడా ఉంటారని ఆశిస్తున్నాను అన్నాడు ఈ కార్యక్రమంలో, స్కూల్ పిల్లలు, దేశభక్తి గేయాలకు సినిమా పాటలకు, నృత్యం చేసి అలరించారు

తర్వాతస్కూల్లోనే భోజనాన్ని పిల్లలు, ఉపాధ్యాయులు కలసి తయారు చేసుకుని తిన్నారు మరికొన్ని సాంస్కృతి కార్యక్రమాల్లో పిల్లలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఒక పండగ వాతావరణం ల ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కస్పాయింట్ కృష్ణ చైతన్య రెడ్డి, డైరెక్టర్ షైనీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జగదీశ్వరిరెడ్డిరాణి,అయేషాభాను,రామాంజులమ్మ, సుజన, అష్రాఫ్, సుగుణ, సుమియా రెడ్డి సాయి, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

రామాపురం, ఫిబ్రవరి 07జనసముద్రం న్యూస్: రామాపురం మండలం హసనాపురం గ్రామం , గొల్లపల్లి లో టీడీపీ నాయకులు పప్పిరెడ్డి ఇరుగుళ్ రెడ్డి నూతనంగా నిర్మించినగృహప్రవేశవేడుకల్లో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ రెడ్డి గారికి ఇరుగుల్ రెడ్డి కుటుంబ సభ్యులు మంగళ హారతులతో, పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.



## శెట్టిపల్లి వారి నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి ఫిబ్రవరి,7 జనసముద్రం న్యూస్: రాయచోటి పట్టణం సరస్వతి నగర్ గాలివీడు రోడ్డు శుక్రవారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు సరస్వతి నగర్ లో శెట్టిపల్లి ఆంజనేయులు గారి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం వేడుక కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు



## ప్రజా సమస్యల పరిష్కారానికే "ప్రజాదర్బార్" టీడీపీ యువ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి"

రాయచోటి, ఫిబ్రవరి 07 జనసముద్రం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికే "ప్రజాదర్బార్" కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" పేర్కొన్నారు..

శుక్రవారంరాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో"ప్రజాదర్బార్"కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు....



ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి స్వీకరించారు

## వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు



జనసముద్రం న్యూస్ దుర్గి.ఫిబ్రవరి 7.

దుర్గి మండలంలో వివిధ గ్రామాల్లోని వ్యాపార సంస్థలకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో స్పాట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీశైలం తెలిపారు. మండలంలో 965 వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు శుక్రవారం నుంచి తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో వెళ్లి బిగిస్తున్నారని అదేవిధంగా మండలంలో ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల కార్యాలయాల్లో ఇప్పటివరకు 300కు పైగా స్మార్ట్ మీటర్లు బిగించగా ఇంకా 300 వరకు ఉన్నాయని వాటికి కూడా త్వరలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శనివారం దుర్గి మండలంలోని విద్యుత్ లో సబ్ స్టేషన్ లోమరమ్మత్తులు నిమిత్తం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మరియు రైతులకు ఇచ్చే 3 ఫేస్ కరెంట్ శనివారం తెల్లవారు ఝామున 4 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు ఇవ్వబడును.

కావునవినియోగదారులుసహకరించవలసినదిగా కోరారు.

## సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి: భీమా నాయక్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, విజయపురి సౌత్.

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఈనెల15న నిర్వహిస్తున్నట్లు బంజారాల రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఆర్.భీమా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా భీమా నాయక్ శుక్రవారం మాచర్లలో మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరపాలని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, అత్యధిక జనాభా కలిగిన మాచర్ల నియోజకవర్గం లో మాచర్ల పట్టణంనందు,బంజార భవనంకు స్థలం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జే. రాంబాబు నాయక్, రాజకుమార్ నాయక్, మంత్రు నాయక్, అంజా నాయక్, వెంకటేశ్వర్లు నాయక్ , శ్రీను నాయక్, గుండ్ల నాయక్ తదితరులు ఉన్నారు.



## మహిళల భద్రత కోసం ఉమాన్ సేఫ్టీ యాప్ లను శక్తి టీం తో డౌన్లోడ్ చేయించిన టూ టౌన్ ఎస్.ఐ జాస్మిన్

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 07.

మహిళల భద్రత కోసం ఉమాన్ సేఫ్టీ యాప్ లను శక్తి టీం తో డౌన్లోడ్ చేయించిన టూ టౌన్ ఎస్.ఐ జాస్మిన్ కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పీ దిరజ్ వినీల్ పర్యవేక్షణలో గుడివాడ టూ టౌన్ సి ఐ చిన్ని నాగప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజు గుడివాడ పట్టణం బస్టాండ్ లో విద్యార్థుల యొక్క స్మార్ట్ ఫోన్లో ఉమెన్ సేఫ్టీ ఆప్ డౌన్లోడ్ చేయించి వాటి యొక్క ఫ్యూచర్స్ ను వివరించిన టూ టౌన్ ఎస్ఐ జాస్మిన్..

విద్యార్థులు మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ను వినియోగిస్తే సకాలంలో పోలీస్ శాఖ స్పందించి రక్షిస్తారని అన్నారు..



ఉమెన్ సేఫ్టీ ఆప్ ప్రతి ఒక్క విద్యార్థిని తమ స్మార్ట్ఫోన్లో డౌన్లోడ్ చేసుకుంటే పోలీస్ శాఖలో ఉన్నత అధికారుల యొక్క ఫోన్ నెంబర్లు అత్యవసరమైనఫోన్నెంబర్లు ఉంటాయని తెలిపారు..

శక్తి టీం మహిళ యొక్క భద్రతకై విధులు నిర్వహిస్తారని అన్నారు

రాత్రి వేళల్లో ఏదైనా దూరపు ప్రయాణం చేసే సమయంలో ఈ యాప్ ను ఉపయోగిస్తే ప్రయాణం చేసే మహిళ యొక్క లొకేషన్ ట్రాకింగ్ అవుతుందని అట్టి వ్యక్తి ఎక్కడికి వెళ్ళినా పోలీస్ శాఖ మానిటరింగ్చేస్తుందనిఈయాప్లనువినియోగించడంవల్లమహిళలకు భద్రత కలుగుతుందని తెలిపారు..

అంతేకాక రక్షణ స్థలాలు పోలీస్ స్టేషన్ హాస్పిటల్స్ అత్యవసర పరిస్థితుల్లో కావలిసిన అన్ని మరియు సోషల్ మీడియాలో మహిళల యొక్క వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేస్తే అలాంటి సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తే ఈ యాప్ ద్వారా వారిని కట్టడి చేయొచ్చని తెలిపారు

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**- తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మేడవరపు రంగనాయకులు ఏకగ్రీవం**
**- మీడియా కమిషన్, జర్నలిస్టు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించిన అధ్యక్షులు**
**- ఘనంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం**
**- రాష్ట్ర కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించిన బాలగంగాధర్ తిలక్**
**- రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన తెలుగు జర్నలిస్టులు**





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, విజయవాడ. తెలుగు జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా విజయవాడలో రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. సభకు సీతారామరాజు సభాధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడవరపు రంగనాయకులు మాట్లాడుతూ ఐక్యత, సంక్షేమం, భరోసా నినాదాలతో ఏర్పాటైన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఉత్తమ జర్నలిస్టులను గుర్తించి, వారిని గౌరవించి అభినందించడం బాధ్యతగా పేర్కొన్నారు. త్వరలోనే ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనివార్యకారణాలతో గత ఏడాది నిలిచిపోయిన ఉగాది పురస్కారాలు ప్రధానోత్సవం మరియు

ఈ ఏడాది ఉత్తమ జర్నలిస్టులకు పురస్కారాలు రెండు కలిపి ఉగాది పండుగ లోగా అవార్డులు మరియు రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా జర్నలిస్టు కార్పోరేషన్, జర్నలిస్టులపై జరిగే దాడులు నివారించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాలు,భవిష్యత్తులోచేయబోయేకార్యక్రమాల పై ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ పూర్వపు కార్యదర్శి, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర కమిటీని ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్యక్షులుగా మేడవరపు రంగనాయకులు, ప్రధాన కార్యదర్శిగా బోడపాటి సుబ్బారావు, కోశాధికారిగా చెవుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కోయా రామారావు, వంగపాటి శివ, ఎం విజయభాస్కర్, నాగశెట్టి సీతారామరాజు, జాయింట్ సెక్రటరీగా బి శ్రీను నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోగులమూడి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులుగా రాజుపాలెం కోటేశ్వరరావు, న్యాయ సలహాదారులుగా దద్దాల జగదీష్, కార్యవర్గ సభ్యులుగా ఆదెపు శ్రీమాన్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్ లు గా ప్రమాణం శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీకి బాలగంగాధర్ తిలక్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి జర్నలిస్టులకు మంచి చేయాలని అభిలషించారు.

## లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 8 హుజూర్నగర్ నియోజకవర్గం ప్రతినిధి అలవాల రవికుమార్

బహు ఘనంగా అన్నదాన కార్యక్రమం.

హుజూర్ నగర్ లోనే ముక్యాల కెనాల్ కాల వ కట్ట దారిలోవేంచేసిన శ్రీ లక్ష్మీనరసింహ పడకరాయిగుట్ట వద్ద ప్రతి శుక్రవారం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం కమిటీ వారు నిర్వహిస్తున్నారు

ఈ అన్నదాన కార్యక్రమాన్ని దాత నల్లజ వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులు భక్తులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన వారి కోరికలు తీర్చే పడగరాయి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఎంత ఇచ్చిన తన రుణం తీర్చుకోలేమని నాకు కలిగి ఉన్న వాటిలో స్వామివారి అనుగ్రహం వల్ల నేను అన్నదాన కార్యక్రమం చేస్తున్నానని ఆయన తెలియజేశారు సభ్యులు మాట్లాడుతూ పచ్చని ప్రకృతి అందమైన గుట్టలు మంచి వాతావరణం కలిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహం ప్రతి ఒక్క భక్తుల మీద ఉండాలని అదేవిధంగా అందరికీ అందుబాటులో ఉన్న పడిగే రాయిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడిని దర్శించుకుని మీ కోరికలు తీర్చుకోవాలని .అన్నదానం ఆకలిని తీరిస్తే ఆ దేవుని దయ నీ కోరికలను తీరుస్తుందని . కొలిసిన భక్తులు కొంగు బంగారమై ఉన్న అమ్మవారు మన దగ్గరికి రావడం మన యొక్క అదృష్టం కాబట్టి భక్తులు అందరూ దర్శించుకుని దేవాలయ అభివృద్ధికి సహకరించగలరని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్నదాన దాత నల్లజ వెంకటేశ్వరరావు అధ్యక్షులు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పురుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్ర వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య ఆలయ ప్రధాన అర్చకులు ఇనుపకుతికెల నరసింహమూర్తి అర్చకులు నరసింహ చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో బాధాపురం తాగునీటి కష్టాలపై తక్షణ పరిష్కారం



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలం బాధాపురం గ్రామంలో గత కొద్ది రోజులుగా ఆ గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులపై తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీవ్రంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని లక్ష్మీ కోరారు. పైపులైన్ లీకేజీల వలన గత కొద్ది రోజులుగా బాధాపురంగ్రామానికి తాగునీటి కష్టాలు ఎదురుతున్నట్లు లక్ష్మీ దృష్టికి రావడంతో ఆమె తీవ్రంగా స్పందించారు ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామ్మోహన్. ఏ ఈ కిరణ్ తో మాట్లాడారు. అక్కడ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెండు రోజుల్లో నేను ఆ గ్రామం వస్తానని బాధాపురం తో పాటు మండలంలో ఎక్కడ ప్రజలకు తాగు నీటి సమస్య ఉండకూడదని ఆమె అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని రేపట్నుంచి తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు లక్ష్మీ తెలిపారు. దర్శి నియోజకవర్గంలో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఎదురైతే తక్షణమే తెలియజేయాలని లక్ష్మీ కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంతో ఉండి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని గొట్టిపాటి లక్ష్మీ కోరారు. ప్రజలకు సకాలంలో తాగునీరు అందాలంటే ఎక్కడా కూడా వాటర్ లీకేజీ లేకుండా నీరు వృధాగా పోకుండా చూడాలని ఆమె సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది







# కూటమి సభ్యులు ఆలపాటి గెలుపుకు కృషి చేయాలి : జీవి రెడ్డి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, మాచర్ల.
కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల టిడిపి బలపరిచిన అట్ట బదులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజార్టీ గెలుపు దిశగా కుటుంబ సభ్యులు విషయాలని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవి రెడ్డి కోరారు శుక్రవారం మాచర్ల పట్టణంలోని నెహ్రు నగర్ టిడిపి పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క బటన్ తో ప్రజల వద్దకు ప్రభుత్వం : కంభంపాటి





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7.
ధ్రువపత్రాలు ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాల చుట్టూ తిరిగే పని లేకుండా ఇంట్లో కూర్చుని ఒక్క మెసేజ్ తో పనులు పూర్తి చేసుకునేలా ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మీ స్మార్ట్ మొబైల్ ద్వారా 9552300009 కి వాట్సాప్ చేసి "మన మిత్ర" యాప్ డౌన్లోడ్ చేసుకొని సేవలను పొందగలరని మాచర్ల మాజీ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి మరియు వాసవి సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర టిడిపి యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్



జనసముద్రం ఫిబ్రవరి 07: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండలం కామదేను గౌరారం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ మేరకు మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఫ్ )నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ముదిగొండ వెంకట్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై,మాదిగ జాతి హక్కులకై పోరడుతూ త్వరలోనే మంద కృష్ణ మాదిగ నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమ విజయవంతానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఫ్ )జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్,ఎంజేఫ్ జిల్లా నాయకులు దర్శనం విష్ణు, ఎమ్మార్పీఎస్ డిండి మండల అధ్యక్షులు జంతుక రేణయ్య లకు ధన్యవాదములు తెలిపారు.

# సెక్రటేరియట్ జనరల్ సెక్రెటరీ కి ఘనంగా సన్మానం



వెల్దండ,ఫిబ్రవరి,08(జనసముద్రం న్యూస్)
తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఎన్నికలలో జనరల్ సెక్రెటరీగా ఘన విజయం సాధించిన ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నాయకుడు ప్రేమ్ నాయక్ ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు బానావత్ శంకర్ నాయక్ శుక్రవారం రోజు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి లస్కర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ వెల్దండ మండల ఉపాధ్యక్షుడు రఘు నాయకు తదితరులు పాల్గొన్నారు

# పోలేరమ్మ అమ్మవారు, పోతురాజు స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, వెల్దుర్తి.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో పోలేరమ్మ అమ్మవారు, పోతురాజు స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి అమ్మవారు, పోతురాజు స్వామి వార్ల విగ్రహాల కు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.
అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారు, పోతురాజు స్వామి వార్ల ను దర్శించుకున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 42 వార్షికోత్స వ కార్యక్రమం




జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
దొనకొండ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళా శాల స్థాపించి 42 సంవత్సరములు పూర్తిగా ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ కె. దునుమన. కాలేజీ చైర్మన్ ప్రకాష్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతిని కాలేజ్ చైర్మన్ ప్రకాష్ తన సొంత నిధులతో చేయూత నిమిత్తం అందించడం జరిగింది. కాలేజీ సిబ్బంది విద్యార్థి విద్యార్థినిలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలంటూ మారుమూల ప్రాంతంలో వెనుకబడి ఉన్న గ్రామాలన్నిటిని ముందుకు తీసుకురావడం కోసం ఆనాడు స్థలం కాలేజీ ఏర్పాటు కొరకు ఇచ్చిన దాత కీర్తిశేషులు మల్లికార్జున రావు గారికి ధన్యవాదాలు తెలుపుకున్నారు వారి కుమారుడు చైర్మన్గా కొనసాగుతూ ప్రోత్సాహం అందిస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధిక మార్కులు సాధించిన సఫియా. రంజిత. సాయి కృష్ణ. ఆఫా. అఖిల. స్వప్న. వీరు అధిక మార్కులు సాధించిన ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతులు అందుకున్నారు . తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దునుమన. చైర్మన్ మాడిశెట్టి ప్రకాష్. అధ్యాపక సిబ్బంది ఖాదర్ వలీ. సుందర్ రావు. మహాలక్ష్మి. నాగ బ్రహ్మం. నాయక్. ఆశీర్వాదం. తదితర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది